క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెదవేగి : డెంగీ జ్వరాల పట్ల ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల వ్యాప్తి అరికట్టొచ్చని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ సూచించారు. స్థానిక పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా డే, జాతీయ డెంగీ మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు మాట్లాడుతూ డెంగీ ఆడ ఈడిస్ దోమ వలన వ్యాపిస్తుందని అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, సీహెచ్ఓ మంగమ్మ హెల్త్ సూపర్‌వైజర్లు రమేష్, యామిని, సుజాత, హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాస్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



వంగూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పెదవేగి: కౌలు రైతులను గుర్తించి వారికి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిందిగా ఏలూరు సహాయ సంచాలకులు ఇ.అనిల్‌కుమారి అన్నారు. పెదవేగి మండలం వంగూరు, జగన్నాధపురం గ్రామం ఆర్ఎస్కే పరిధిలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. కార్యక్రమానికి ఏలూరు సహాయ సంచాలకులు అనిల్‌కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంగూరు గ్రామంలో వరి నాట్లు ముమ్మరంగా జరగడంతో నాట్లు వేసే సమయంలో నారు కొనలు తుంచి నాట్లు వేయడం వలన కాండం తొలుచు పురుగు నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, ఉద్యానవన అధికారి ఎం.రత్నమాల, సెరికల్చర్ సిబ్బంది, వీఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లకు నోటీసులు ఇవ్వండి

దెందులూరు: సాక్షి ఛానల్ ప్రసారాలను నిలుపుదల చేసిన కేబుల్ ఆపరేటర్లకు నోటీసులు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ రాష్ట్ర కార్యదర్శి కట్టా ఏసుబాబు కోరారు. మంగళవారం దెందులూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు లిఖిత పూర్వక వినతిపత్రం అందజేశారు. ప్రతి వినియోగదారుడు కేబుల్ కనెక్షన్ పెట్టించుకుని డబ్బులు నెలవారీగా కడుతుంటే అన్ని ఛానల్స్ ప్రసారం చేయవలసిన కేబుల్ ఆపరేటర్లు ఒత్తిళ్లకు గురై సాక్షి ఛానల్ ప్రసారాన్ని నిలుపుదల చేయడం బాధాకరమన్నారు. ట్రాయ్ నిబంధనల ప్రకారం కేబుల్ ఆపరేటర్లు ప్రసారాలను నిలుపుదల చేయడం తగదన్నారు. డబ్బులు కట్టిన ప్రతి వినియోగదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పంపాలని కోరారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

నిడమర్రు: జల్లి కొమ్మర మోడల్ ప్రైమరీ స్కూల్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాలలో ఆ స్కూల్ పూర్వ విద్యార్థులు రూ.15 వేల విలువైన ఐరన్ ఆఫీస్ బీరువాను పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కవల రాజేష్, కురెళ్ల లోకేష్, మద్దాల సంజీవరావు, అడ్డగర్ల వెంకన్నబాబు

ఫొటో ఫ్రేమ్స్ అందజేత

ఉంగుటూరు: వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సీతాల వినాయకరావు ఎనిమిది వేల రూపాయలతో ఇరవై ఆరు దేశ నాయకుల ఫొటో ఫ్రేమ్స్ పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట పోతురాజు పూర్వ విద్యార్థి, తన క్లాస్‌మేట్ అయిన వినాయకరావుకు అభినందనలు తెలియజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

దెందులూరు: కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదని రవి కిరణ్ కంటి ఆసుపత్రి రెటీనా ప్రత్యేక వైద్యులు రవికిరణ్ డాక్టర్ హేమలత అన్నారు. మంగళవారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింతయ్య బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలు కంటి శుక్లాలు వైద్య పరీక్షలు సేవలు మందులు ఉచితంగా పొందారు.

ఆసుపత్రి కెమెరా అపహరణపై కేసు నమోదు

భీమడోలు: భీమడోలులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాను దొంగిలించారు. మంగళవారం ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై.సుధాకర్ తెలిపారు.

జనం గుండెల్లో చెరగని రాజముద్ర

- జన నేతకు ఘన నివాళులు
- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు

ఉంగుటూరు: మహనేత రాజశేఖరరెడ్డి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని పలువురు వక్తలు అన్నారు. మండలంలో రాజశేఖరెడ్డి విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. నారాయణపురంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా పీడిత, దళిత ,పేద వర్గాలకు జీవన స్థితిగతులు అర్థం చేసుకొని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. అనంతరం చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మరగ రమావతి, ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు బందారు నాగరాజు, ఎంపీటీసీ అరవెల్లి మహాలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు అడపా శ్రీనివాసరావు, పైడి అరుణకుమార్, యెలిశెట్టి పాపారావు బాబ్జి మనసాల నాగమణి, రాయిలక్ష్మి, కరణం బుజ్జి, ముత్త బుజ్జి, ఆకులరాజా, బాబావల్లీ, మనసాల కోటేశ్వరరావు గంటాశ్రీలక్ష్మి, దొంతంశెట్టి సత్యనారాయణ, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, రంగు వెంకటేశ్వరరావు, పుప్పాల గోపి వెంకటేశ్వరరావు, దావీదు, మిద్దే సత్యవతి, వెంకటేశ్వరావు పంతులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంక్షేమానికి చిరునామా

నిడమర్రు: వైఎస్సార్ అంటే సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. మంగళవారం మహనేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బడి రమణ విస్సాకు, వైఎస్సార్ సీపీ నాయకులు కోడూరి రాంబాబు, చినిమిల్లి శ్రీనివాసరావు, వేగేశ్న వెంకట సుబ్బరాజు, కొంచాడ గోవిందరావు, గుర్రాల ఆంజనేయులు, పోతురాజు భీమన్న, బద్ది రెడ్డి సుబ్రహ్మణ్యం, దాసరి హనుమంతు, రుద్దరాజు సోమరాజు, సరిపిల్ల శివ, అద్దంకి రాజు, సంకు సత్యకుమార్, కాన్వెంట్ శ్రీను, కిలారి సత్యవతి రవిబాబు, వెల్లంకి నరేష్, నడింపల్లి సోమరాజు, కామిలి జామ, అలుమోలు గంగారావు, మారిశెట్టి వెంకట్, జాలాది రవి, శెట్టి సురేష్, సత్తి రెడ్డి, యర్రా నాని, కాకర్ల నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు గుండెల్లో నిలిచిన మహనీయుడు వైఎస్సార్

పెదవేగి: ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పెదవేగి ఎంపీపీ తాతా రమ్యకుమార్ అన్నారు. మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెదవేగి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

సంక్షేమంపై వైఎస్సార్ చెరగని ముద్ర

గణపవరం: ఉమ్మడి ఏపీ చరిత్రలో సంక్షేమ పథకాలకు పురుడు పోసిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, సంక్షేమంపై వైఎస్సార్‌ది చెరగని ముద్ర అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నడింపల్లి సోమరాజు, మండల కన్వీనర్ దండు రాము అన్నారు. మంగళవారం గణపవరంలో సంత మార్కెట్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు సలాది దుర్గా రత్నకుమారి, ఉంగుటూరు నియోజకవర్గ బూత్ కన్వీనర్ దండు రాజకుమార్‌రాజు, స్టేట్ యూత్ సభ్యుడు భాస్కరరాజు, నాయకులు రొంగల శ్రీను, తెనాలి సునీల్, కొండేటి వెంకటరత్నం, కూసంపూడి రామకృష్ణ, అడపా త్రినాథ్, ఉండి అంతిర్వేది తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: చేబ్రోలులో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



ఉంగుటూరు: నారాయణపురంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



గణపవరం: పీహెచ్‌సీలో రోగులకు పళ్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నిడమర్రు: బువ్వనపల్లిలో వైఎస్సార్‌కు విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న సంకు సత్యకుమార్



దెందులూరు: నాగులదేవునిపాడులో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, పార్టీ నాయకులు

జనహృదయ నేత వైఎస్సార్‌కు నీరాజనం

భీమడోలు: సంక్షేమ ప్రధాత, అపరభగీరథుడు పేద గుండెల్లో కొలువైన జనహృదయ నేత, మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి భవిష్యత్తు తరాలకు ఆదర్శ ప్రాయుడని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ పాము సునీతమాన్‌సింగ్ క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ అభిమాని రేవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తనకు ప్రాణ భిక్ష పెట్టిన వైఎస్సార్ విగ్రహం వద్ద మోకాళ్లపై నిలబడి ప్రార్థించారు. గుండుగొలను వైఎస్సార్ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, జిల్లా నాయకులు చిలువూరి సత్యనారాయణరాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, రాష్ట్ర యువజన సెల్ కార్యదర్శి మద్దుల రాజా, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆల్తి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, మండల ఉపాధ్యక్షుడు రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు ఆల్తి గోపి, గంటా శ్రీనివాసరావు, సత్తా నాగిని, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల కన్వీనర్లు రామిశెట్టి శ్రీనివాస్, పాము మాన్‌సింగ్, అంబటి నాగేంద్రప్రసాద్, నాయకులు గొటికల మురళీ, సుబ్బరాజు, కాలి రవి, సకల గోవింద్, కొడవలి రవికుమార్; కిలపర్తి భాస్కరరావు, అడబాల నాగభూషణం, నున్నా నాగేశ్వరరావు, కూరపాటి రవికుమార్, ఆల్తి సురేష్, సుతాపల్లి ప్రసాద్, సవలం నాని, భాస్కరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు సుబ్బరాజు, వార్డు సభ్యుడు గొటికల మురళీ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్సార్

దెందులూరు: రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని అభివృద్ధి సంక్షేమంతో తులతూగాలని దూరదృష్టితో పాలన అందించిన మహనేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధి అని జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు అన్నారు. మంగళవారం మండలంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు ముసునూరు శివ, ముసునూరు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సాంగా ప్రమీల వెంకటేశ్వరరావు, వార్డ్ మెంబర్ కొండపల్లి శ్రీధర్, కిరణ్, చంద్రమోహన్, మల్లిక్, రాజా, బాబురావు కార్యకర్తలు పాల్గొన్నారు. దెందులూరు, శ్రీరామవరం, పెరుగ్గూడెం, దోసపాడు, పోతునూరు, సానిగూడెం, కొవ్వలిలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి కట్ట ఏసుబాబు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తోత్తడి వేదకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి చల్లా మేరీ రాజు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గోరిపర్తి శ్రీనివాసరావు, నాయకులు కట్ట వెంకటసుబ్బారావు, గుంపుల ఇశ్రాయేలు, బల్ల విజయ్ కుమార్, పండు, మధు, రవికుమార్, తొత్తడి కృష్ణ, డీపీఆర్, కమ్ముల మోహన్, వంశీ, మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, నాయకులు కామిరెడ్డి జలజాక్షి, అంగడాల వెంకటేశ్వరరావు, అక్కినేని శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎలమర్తి రామకృష్ణ, ఎలమర్తి రేవతి, యలమర్తి సత్తిబాబు నెల్లూరు వెంకటరామయ్య (బాబి), ఎలమర్తి బాపూజీ సరిపల్లి రామకృష్ణ, ఫ్రాన్సిస్, రోహిణి, చట్టమాల ఏసురత్నం, సూరిశెట్టి సుధాకర్, చెట్టుమళ్ల ప్రేమ్‌కుమార్, చబలమూడి ధర్మారావు, మహేంద్ర, ఏసురత్నం, యోన మారయ్య, సుధీర్, బోదుల స్వరూప్, నున్న ఆశీర్వాదం తలారి రామకృష్ణ, నాయకులు కాలి రాజు, వట్టిపల్లి నాగరాజు, వాసే ప్రశాంత్, కాలి కుమార్ రాజా, అద్దంకి మహాలక్ష్మి, కాటి సుధాకర్, గొల్ల నాగరాజు, వీరస్వామి, పోలయ్య, గుటుకుల భూషణం, నీటూరి సాయికృష్ణ, పెద్దిరాజు, శంకర్ తదితరులు మహనేతకు నివాళులర్పించారు.

ఘనంగా డాక్టర్ వైఎస్‌రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

చరిత్ర ఉన్నంతకాలం మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కీర్తి ప్రతిష్టలు ఆదర్శమైన పాలన సుస్థిరంగా నిలిచి ఉంటాయని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత భారీ కేక్ ను పార్టీ నాయకులతో కలిసి అబ్బయ్య చౌదరి కట్ చేశారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్, దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేక లక్ష్మణరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముదుగురు సూర్యనారాయణ, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు పల్లెం ప్రసాద్ ప్రభాకర్ రావు, పార్టీ నాలుగు మండలాల అధ్యక్షులు కామిరెడ్డి నాని, జానంపేట ప్రసాద్ బాబు, తేరా ఆనంద్, అప్పన ప్రసాద్, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచులు సునీత, నవ్య, ప్రభుదేవా, వర్రి నారాయణరావు, లక్ష్మీ దుర్గ, మాణిక్యాల రావు, ప్రచార విభాగం దెందులూరు నియోజకవర్గం ప్రెసిడెంట్ తోట పద్మారావు, దెందులూరు జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, నిరంజన్, నాగేశ్వరరావు, దేవానంద్ పాల్గొన్నారు.



పెదపాడు: దివ్యాంగులకు పళ్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడులో..

పెదపాడు: మండలంలో మహనేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదపాడు మండలంలోని అప్పనవీడు, పెదపాడు గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అప్పనవీడులో మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



పెదవేగి: వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తాతా రమ్య



దెందులూరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వడ్డీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్



భీమడోలు: వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, రాష్ట్ర, జిల్లా నాయకులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

భీమడోలు: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ కనుమాల రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎంపీటీసీలు ఈ సమావేశాన్ని బహిష్కరించాలని నిర్ణయించినా కోరం సరిపడా ఏడుగురు సభ్యులను పిలిపించి సమావేశాన్ని సాదాసీదాగా నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖల వారీగా ప్రగతిని సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి సమక్షంలో తమ శాఖలోని ప్రగతిని సభకు వివరించారు. అయితే ఎంపీటీసీ సత్తా నాగిని పలు సమస్యలను లేవనెత్తారు. గుండుగొలనులోని డ్వాక్రా మహిళల నుంచి అనధికారంగా సభ్యుని వాటా కింద రూ.1200 వసూలు చేస్తున్నారని ఆ గ్రామ వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సత్తా నాగిని సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఏపీఎం రత్నకుమారి, సీసీ వరలక్ష్మీలు మాట్లాడుతూ వాస్తవానికి సంఘం ఏర్పడినప్పుడే ఒక్కో మహిళ నుంచి రూ.100 వాటా కింద వసూలు చేస్తారని, గుండుగొలనులోని ఆదర్శ సంఘం చెల్లించకపోవడంతో చెల్లించాలని కోరినట్లు వారు తెలిపారు. సంఘం ఏర్పడి చాలా సంవత్సరాలు గడిచినా ఎప్పుడు అడుగడం ఏమిటని ప్రశ్నించారు. ఎంపీపీ కనుమాల రామయ్య వెంటనే విచారించి సమస్యను పరిష్కరించాలని వారిని ఆదేశించారు. అదే విధంగా గుండుగొలను సీఎస్ఐ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు లేక మూసివేసామని, సమీపంలోని నెం.1 పాఠశాలలో విద్యార్థులు చేరినట్లు ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావు సభలో తెలియజేయగా స్పందించిన ఎంపీటీసీ సత్తా నాగిని మా దళిత వాడలోని పాఠశాలను మూసివేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆటోల్లో వేరే పాఠశాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ పాఠశాల ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, ఏవో రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఈలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



డెంగీ మాసోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కనుమాల రామయ్య, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, వైద్యులు

కూటమి పాలన లో నిధులు విడుదల చేయడం లేదు

వైసీపీ ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసుకుంటే ఈ కూటమి ప్రభుత్వం మండల పరిషత్‌లకు నిధులు ఇవ్వకపోవడంతో నిర్వహణే కష్టంగా ఉందని భీమడోలు ఎంపీపీ కనుమాల రామయ్య అన్నారు. భీమడోలు సర్వసభ్య సమావేశం ముగింపు సభలో ఆయన కూటమి పాలనపై విమర్శలు చేసారు. సర్వసభ్య సమావేశంలో వారి శాఖల్లో ప్రగతి లేకపోవడంతో నాలుగు మాటలు చెప్పి వెళుతున్నారని విమర్శించారు. కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కష్టంగా ఉందని, గత ప్రభుత్వం మహిళలకు సున్నా వడ్డీ, ఆసరా తదితర మహిళా పథకాలు అమలయ్యేవన్నారు. గత ప్రభుత్వ హాయంలో మండల పరిషత్ నిధులు రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. పీహెచ్‌సీలు, అంగన్‌వాడీలు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఈ కూటమి పాలనలో మండల పరిషత్‌కు నిధులు విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వం వివక్షత చూపకుండా నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు.

విశేష అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

భీమడోలు: గుండుగొలనులో స్వయంభుగా వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఫౌండర్ బర్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని స్వామి వారికి ప్రీతికరమైన రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని పలు రకాల కూరగాయలతో వినూత్నంగా అలంకరించారు. ఆలయ పూజారి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



శాకంబరి అవతారంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ఎజెండా లేకుండా రమ్మంటున్నారు

భీమడోలు: ఎజెండా లేకుండా నోటీసులిచ్చి రమ్మంటున్నారు. ఎందుకు వెళుతున్నామో మాకే అర్థం కాలేదని పలుమార్లు అధికారులు, వైఎస్సార్ సీపీ ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. అయినా తీరు మారలేదు. దీంతో మంగళవారం నిర్వహించిన భీమడోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదని భీమడోలు వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఎజెండాలోని అంశాలు లేకపోవడంతో నోటీసులు ఇచ్చి సంతకాలు పెట్టి వెళ్లమంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్ సీపీ ఎంపీటీసీల కన్నా కూటమి నాయకులకే పెద్ద పీట వేస్తున్నారు. మాకు సమావేశంలో ఏ బిల్లులు చేసుకుంటున్నదీ, జమా ఖర్చులు తెలియజేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరామని ఎంపీటీసీలు పేర్కొన్నారు.

నేడు మండల అధికారులు, ఉద్యోగులకు శిక్షణ

దెందులూరు: మండల అధికారులకు, గ్రామ సచివాలయం ఉద్యోగులు బుధవారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని దెందులూరు ఎంపీడీఓ కే శ్రీదేవి అన్నారు. మంగళవారం దెందులూరు ఆమె కార్యాలయంలో మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్సమెంట్ ఇండెక్స్‌పై అవగాహన సమావేశం జరుగుతుందని డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,అన్ని శాఖల మండల అధికారులు విధిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఉంగుటూరు: మండలంలోని నారాయణపురం డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ విక్టర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్‌రావు, ఎంపీడీవో జీఆర్ మనోజ్, సుధీర్, పి.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.